# నేనెందుకు బ్రతికాను

నాగభైరవ కోటేశ్వరరావు



శ్రీ పర్వతమ్ముపైన చిందిన నాగార్జునుని బోధామృతము కలిపి కృష్ణవేణి తరంగాలు సందడించే చోటు—

నిర్మలమైన తన నీటిలో రారాజు నన్నయల ప్రతిబింబాలు పడినాయని గలగలలతో గోదావరి నవ్వుకునే చోటు—

కాకతీయుల ఘనతను, గణపతి రుద్రమల కథలను వినిపించడానికి తెలంగాణ లలిత వీణ మీటుకొనే చోటు—

అమరావతి శిల్పాలు, త్యాగయ్య గానము ఇరుగు పొరుగు వారికి నోరూరించిన చోటు—

పానకూటితో సమతా సిద్ధాంతాన్ని పలనాటి బ్రహ్మన్న పదిమందికి పంచిన చోటు—

తను కాలి వెలుగునిచ్చే దీపంలాగా సాహితీ సంఘ సంస్కారాల కోసమై యుగకర్త వీరేశుడు జీవితాన్ని వెచ్చించిన చోటు—

పంకంలో పద్మంలాగా, సంకుచిత జగంలో జన్మించి, తన తావిని తోటివారికి పంచిపెట్టిన విశ్వదాత జన్మించిన చోటు—

దేశ దాస్యచ్ఛేదనం కోసం ఆంధ్ర కేసరులు రొమ్మొడ్డి నిల్చిన చోటు—

ఇది నా ఆంధ్ర దేశం. ఇలపైని స్వర్గం. పాడిపంటల సౌభాగ్యానికి దుర్గం. చాలులో రతనాలు మొలిపించే కాపులకు కాపురం.

పాత సిద్ధాంతాలు పరిమళించిన చోటు — క్రొత్తకు నివాళులను ఇచ్చే తావు—ప్రపంచంలో ఏ ప్రాంతానికి ఆపద వచ్చినా జాలిగుండెలతో ఆదుకొనే దయాంతరంగ.

వంగరాష్ట్రం ఒకనాడు కరవున బడితే వరియన్నం పంపించింది నాదేశం—ఉత్తర రాష్ట్రాలు ఆహారానికి కటకటలాడితే వరియన్నాన్ని వడ్డించిన అన్నపూర్ణ నా దేశం—తనకెంత బాధ కలిగినా సహిస్తుంది గాని, పరివారి బాధలు సహించలేదు నా తల్లి.

రాయలసీమను కరవు రాకాసి కాటు వేస్తే, గోదావరి అలలు కొంప ముంచేస్తే, సహించింది — ఓర్చింది — సహనాన్ని నేర్పింది,

అలాటి ఆంధ్ర భాగాణంలో మా గ్రామం ఒకటి. చూడ్డానికి చిన్నదైనా సుజనులకు ఆవాసం. ఒకనాటి మహాకవి

విర్రా ప్రెగడ ఈ ప్రాంతంలోనే తిరిగాడు. పశు సంపదకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రాంతమిది.

ఒకవైపు గుండ్లకమ్మానది కోమలమైన నీటితో ప్రవహిస్తుంటే, యింకోవైపు ఊరచెరువు నెలకొనివుంటే మా వూరు మధ్యలో సుందరంగా వుండేది. తూర్పున కరణాల తోపులో మామిడి చెట్లు, పడమర రామభజన మందిరమూ మరీ అందాన్ని అమర్చేవి.

మా వూరు భూదేవి మెడహారంలో మేటి రత్నంకాదు. ఆమె కాలిగోరూకూడా కాదు. మా గుండ్లకమ్మనది మందాకిని కానేకాదు. వేసవిలో ఎండిపోతుందిగదా! మా వూరి చెరువుల్లో రాజహంసలు లేనేలేవు — అప్పుడప్పుడూ వచ్చే స్వాతికొంగలు తప్ప — మేడలను మిద్దెలను మా వూరు ఎరుగదు — కొన్ని పెంకుటిండ్లు, పూరిళ్లూ — యివే మా భవనాలు.

సూర్యోదయానికి ముందే పొలంపోయి సూర్యాస్తమయం తర్వాత యిళ్లకు చేరే హాలికులు శ్రమజీవులేగాని సోమరులుకారు. వరుసలతో తప్ప పేరులతో ఎవరూ పిలుచుకునేవాళ్లేలేరు రామనూచారి మా వూళ్లో పురోహితుడు. వర్ణాశ్రమధర్మాలు సముద్ధరించాలని వారి ఆశయం. సుబ్బిసెట్టిది మావూరే—అతడేగదా మావూరి కుబేరుడు. కాస్త ధరయెక్కువేగని, వారి కొట్లో మాకు లభించని వస్తువు వుండదు. ఇంతకన్నా చెప్పాల్సిన విశేషాలేమీలేవు ఒక్కసుబ్బయ్య తాతను మినహాయిస్తే—తాత ఎవరో ఎక్కడివాడో ఎవరికీ తెలీదు. రామభజనమందిరమే తాతకు నివాసస్థానం—చుట్టూచేరి చెవికోసుకొని వినేవాళ్లకు పురాణాలు చదివి చెప్పడం తాత పని—వారు పురాణాలకు వ్యాఖ్యానం చెప్పేప్పుడు, నైతిక పునరుద్ధరణే ప్రధానాశయంగాపెట్టుకొని జన్మించిన మహాపురుషుడా యితడని అనిపిస్తుంది నాకు—ఇంకా మా వూరికి నవనాగరికత వాసనలు తగులలేదు.

* * *

పగలంతా సూర్యభగవానుని కిరణాల స్పర్శతో పులకిస్తున్న భూదేవిని చూచాడు చీకటి చోరుడు. సూర్యుడు వెళ్లిపోయాక ఈసుతో ఆమెను కౌగిలించాడు. ఆకరాళ కౌగిలింతను జూచి, ఆకాశం జాలితో ఏడిస్తే మేఘాలు మేస్పడినాయి. ఆకాశమంతా మేఘాలే—ఉరుములతో కేకలు బెడుతున్నాయి. ఇంద్రదేవుడు తన జలద సైన్యాన్నంతటినీ ఒకసారి చూడాలని కోరికతో ఆజ్ఞాపించాడేమో మేఘాలన్నీ వరుసలు దీరాయి—ఫెళ ఫెళలు జూచి వెలుతురు భయపడి పారిపోయింది. పారిపోయిన వెలుతురుజూచి మేఘాలు నవ్వుతుంటే, ఆ నవ్వులే మెరపుల పువ్వులైనాయి. మెరపుకన్నెలు గడుసుగా గగనరంగంమీద నిలబడి, భయంకరంగా నాట్యం చేస్తుంటే, మొయిలు మృదంగం వాయిస్తుంది—

అటుయిటు ఎటుజూచినా కారుచీకటి—
అటు యిటు ఎటుజూచినా గాలిహోరు—

ప్రేమికుడు ప్రియురాలి బుగ్గలనిమిరినట్టుగా మొదటగాలి మెల్లగాసాగి చరాచర జీవాళిని గారవించింది.

జూదరిభర్త నగలకోసం పెండ్లాన్ని వేధించే విధంగా, గాలిదేవుడు భూసతిని ఏడ్పించడం మొదలు పెట్టాడు.

తర్వాత రాక్షసుడొకడు విజృంభించి శత్రువులను మోదుతున్న రీతిగా, గాలి దేవుడు జీవకోటిని గంద్రగోళం చేయసాగాడు.

గాలి మోదులకు చెట్లు గడగడా వడకాయి. గాలి మోదులకు పిట్టలు కంపమొందుతున్నాయి.

నడక పూర్తిగా చాతగాని పసివాని నడకలలాగా సాగిన చినుకులు, భీతితో పర్వెత్తు దొంగలలాగా పరుగెత్తడం మొదలెట్టాయి. ఆకాశం చిల్లులుపడిన రీతిగా కుంభవృష్టులు. పార్వతికి సగం దేహమిచ్చాడనే కోపంతో, గంగమ్మ శివుని జటాజూటం వదలి భూమికి తరలివచ్చిందేమో—

పరాకష్ఠను చెందిన పాపాన్ని జూచి, దేవుడీ శాపము పంపలేదుగదా! కారుమబ్బులు హోరుగాలులు పంపించి ప్రళయాన్ని సృష్టించ లేదుగదా? నిన్నమొన్నటిదాకా ఐక్యంగావుండి, ఈ నాడు విభజన కోరుకునే ఆంధ్రుల చర్యకు నిరసనగా ప్రకృతి ప్రకోపించ లేదుగదా!

కాకపోతే ఈ ఘోరమేమిటి? ఈ ప్రళయమెందుకు? ఈ భయద గర్జఘుని భీకరఘోష లెందుకు?

ఊయెల్లో నిదురపోయే అమాయకపు పసికందు మేల్కొని కేకవెట్టాడే! అమ్మ ఒడిలో ఆదమరచిన పసివాని గుండెలు దడదడ మన్నాయే! ఆవుదగ్గర లేగదూడ భయపుచూపు చూస్తుందేం? రావిచెట్టు మీద గూటిలో అనురాగవతి, తన పెంటిపిట్టమీద నుసురెక్కగప్పిన పోతుపిట్టకు దిక్కు దోచదేం?

ఇది భూమిచేసిన పాపమా?
భువన శాసనుడి శాపమా?
ప్రకృతీ వధూటికి కోపమా?
వీటన్నిటి ఏకపు రూపమా?

—ఏమో—ఏమైనప్పటికి క్షణ క్షణానికి గాలి హోరుహెచ్చింది. వాన జోరెచ్చింది. నిముషానికి ఒక చెట్టు కూలిపోతుంది. గూళ్లుకూలిన పక్షులగోడు వర్షం మింగుతోంది. మన్నూ మిన్నూ ఏకంజేస్తుంది వాన—కన్ను కన్నూ విడగొడుతుంది తిమిరం — అవని ఆకాశం అంధకారంతో నిండిపోయింది.

గాలిదయ్యం నాల్కజాపింది. నా కుటీరంలో వెలిగే ఆముదపు దీపాన్ని కాస్త ఆర్పివేసింది. పూరిగుడిసెలో అంధకారం. ఊళ్లో గాఢాంధకారం. నేలమీద సర్వాంధకారం. నింగి అంతా అంధకారం.

అంధకారం రాజ్యం చేస్తున్న గుడిసెలో నేను నా సంసారం—ముసలితండ్రి, వ్యాధితో మంచం బట్టిన తల్లి, నా యిల్లాలు, అభము శుభము ఎరుగని పసివారు—అందరి మనస్సులో భయం. అందరి మనసుల్లో అంధకారం.

అంధకారంలో ఒక్కణ్ణి లేచాను. 'అమ్మా, నాన్నా' అని పిలిచాను. అమాయకులైన నా పాపల్ని, అబలను దగ్గరకు చేర్చుకున్నాను—

'ఇది తప్పక తుఫానే — ప్రమాదం నెత్తికి ముంచుకువచ్చింది' అన్నాడు తండ్రి. అంతలో యింటిముందు రావి చెట్టు కూలిపోయింది. అదే మా నాన్న ఆరాటానికి జవాబుగా మారింది.

జబ్బు మూసినకన్ను తెరువకుండా పడివున్న అమ్మ అడిగింది — 'గాలివాన వచ్చిందా బాబూ' — విరిగిపడిన మా యింటిగోడ జవాబు చెప్పినట్లయింది. బిడ్డలు నా ప్రక్కలో కరుచుకుపోయారు.

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥



35సం॥ అనుభవం

వరిబీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

వివరములకు:

రే అండ్ కో ఆసుపత్రి

గాలిగూడ నయబస్‌డిపో ఎదుట,


హైదరాబాద్-12

ఆఫీస్ ఫోన్: 42870. ఇంటిఫోన్: 45426



ఇండియాలో మొదటి దఫా

E-70 స్టాండర్డ్ రూ. 100/-ల్లో



3 బ్యాండ్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ (2 ఏండ్లు గ్యారంటీ) కొద్ది స్టాకే గలదు.

వ్రాయండి లేక కలుసుకోండి.

EVERY ELECTRONICS INDUSTRIES,

922, Kucha Rohilla Khan,

Darya Ganj, Delhi—6.



మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1 తెల్సుకోదగ్గవి:- మీ జీవితసుఖసంతోషాలకు మీరు తెలుసుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు రూ 5-00 2 అద్భుతహాస్యకథలు:- మీరు నవ్వటానికి యితరులనుబాగా నవ్వించటానికి కొన్ని వందల నవ్వించే కథలు రూ 3-50. 3. తేలికపనులు:- చిన్నపరిశ్రమలకు సర్కారీ సంపాదనకు ఎన్నో రకాల సరుకులు, సులభంగా చేసుకోనే విధానాలు రూ.3-50 4. మంత్రశక్తి:- మీ కోర్కెలు నెరవేర్చుకోవటానికి వివిధమంత్రాలు వాటి అద్భుత రహస్యాలు సాధనమార్గాలు రూ 3-50. 5 జీవితరహస్యాలు:- మీ దాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవటానికి అనేక దివ్యకామసూత్రాలు రూ 3 50 6 యువతి:- స్త్రీలను గురించి యువతీయువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహలవిషయాలు రూ 3-50 7 సంతానము:- కామసుఖాలు అనుభవించుచు కూడ అవసరం లేనపుడు గర్భంరాకుండా 60 సులభమార్గాలు రూ 3-50. ప్రతి రచన ఎ.యస్.మూర్తి, యం ఏ పోస్టు ఖర్చులు చిత్తం దేశసేవ ప్రచురణలు, ఏలూరు.2., ఆంధ్రకు వ్రాస్తే మీకు కావలసినవి వి పి పోస్టుద్వారా పంపబడును.


# నేనెందుకు బ్రతికాను

వారి గుండెల భయపు చప్పుడు వాద్యాలు నాకు స్పష్టంగా వినిపించాయి. అబల— నా యిల్లాలు నా నడుముకు వణుకుతూ తనచేతిని చుట్టింది. ఇంతలో మా కుటీరపు కప్పు చీలిపోయింది. నీరు ధారగా కారడం మొదలెట్టింది.

ఓ భగవాన్! ఈ భయంకర భయద క్షణాలు మాకుమాత్రమే వున్నాయా? మూడుకోట్లమంది నా తెలుగు సోదరులనుగూడా ముంచేస్తున్నాయా?

ఇంటిముందు కోష్టంలో దుక్కిటెద్దు అంభా అని అరచినాయ్. కోష్టం వంగినట్లు మెరుపులో చూచాము. ఆవు అరచింది. లేగదూడ అరపు ఆగిపోయింది, అయ్య ఆగలేకపోయాడు. పశువులకష్టాన్ని ఏర్పైతూ చూడలేదు. లేచి బయటకు పోయాడు.

'వద్దు నాన్నా! నువ్వాగు! నేను చూచి వస్తాను? — నా మాటల కంటె ముందుగా నాన్న వాకిలి దాటిపోయాడు. తండ్రి ముసురులోకి వెళ్ళాడు ఏం బాధ పడుతున్నాడు — మూర్ఖుణ్ణి యిక్కడ వుండవచ్చునా? పసివారు భయంతో బిత్తర పోతున్నారు వారిని వీడిపోవచ్చునా జన్మనిచ్చిన తండ్రి ఒక దెసన—జన్మ పొందిన బిడ్డ లొకదెస—అటా—యిటా ఎటుసాగడం — అటు నుయ్యి — ఇటు గొయ్యి—దేనిలో దూకడం?

ఏమిటి చేయడం?

ఇంతలో కోష్టం పూర్తిగా నేలగూలిన శబ్దం వినిపించింది. ముసలి తండ్రికి ఏమి ఆపద గలిగిందో? లేచాను నాకు బ్రతుకునిచ్చిన తండ్రి—ఏమైనాడో చూడాలి. 'వద్దండీ' అంది భార్య. పిల్లలుగోడుగా ఏడ్చారు. ఇవేవి నాకు వినిపించలేదు. సాగి ఒక ఐదారు అడుగులు వేశానోలేదో, దభీమని యింటి దూలం కూలింది. ఒక్కపెట్టున పిల్లలేడ్చారు — రెక్క పట్టుకొని ఆడది బావురుమంది. దిక్కుతోచక నాలోనేను బిక్కుబిక్కుమని యేడ్చాను.

గొడ్లకోష్టం క్షణం క్రిందట కూలిపోయింది. జడిలోకి తండ్రిపోయాడు. నాకొంప నిలువునా కూలింది. ఒక్కపెట్టున బిడ్డలేడ్చారు. రెక్కపట్టుకొని నాభార్య యేడ్చింది—దిక్కుతోచని స్థితిలో నేను బిక్కుబిక్కున యేడ్చాను.

'అమ్మా! ఎక్కడున్నావమ్మా!' — జవాబులేదు. అంతచీకటిలో అమ్మకోసం వెదికాను. అమ్మ యిదిగో ఈ మంచంలోనేవుంది. ఆమె ప్రాణం మాత్రం పోయింది. నన్నుగూర్చి ఆలోచనలు సలిపే వెన్నమనసున్న తలమీద నాకుటీరంలో దూల మొరిగింది. నాకు గోరుముద్దలు పెట్టిన అమ్మ చేతివ్రేళ్ళమీద పెద్ద వాసము విరిగిపడింది. నాకు జోల పాడుతూ, పండించిన అమ్మ గుండెల మీద పెద్దగోడ బండలు పడ్డాయి. 'అమ్మా! అమ్మా! పలుకవా! నీ రాముణ్ణి! నేను పిలుస్తున్నానమ్మా! ఒకసారి చూడవమ్మా!'

ఫెళఫెళార్భటి మించింది. ధనధనారావాలు హెచ్చాయి. చుట్టూ గోడలు కూలే శబ్దము. ఎటువిన్నా భయంకర శబ్దము. చెదిరి పడుగుండెలు చిక్కబరుచుకున్నాను. బెదిరిపోయే మనసును పదిలపరచుకున్నాను.

ఇంతలో మోకాలి బంటిగా నీరువచ్చి చేరింది. అంతకంతకు మొలబంటివరకు వచ్చి పారింది. కన్నతల్లికి మనసులో కట్టకడపటి వీడ్కోలు చెప్పుకున్నాను. వానలో బయటికిపోయిన తండ్రిని లేనివానిగా జమకట్టుకున్నాను. ముద్దుకూతురు శారదను భుజంమీద ఎక్కించుకొన్నాను. చంటివానిని చంకలో యిరికించుకొన్నాను. ఈ యింటికీ నాకూ యిక రుణం తీరింది. నాకేదో మొండిధైర్యం సమకూరింది. పుట్టిపెరిగి పెద్దవాడినైన యింటిని వదలి, జల్లులో, జడిలో వెల్లువలో, పిల్లలతో, యిల్లాలితో వెలుపలికి వచ్చాను. వెల్లువలో, పిల్లలతో, యిల్లాలితో వెలువలికి వచ్చాను. వెల్లువల వీధిలో ప్రవేశించాను. దిక్కుతోచని కాళరాత్రి దిక్కులేని దీనులం క్రింద ప్రవాహంపైన వర్షం హృదయాల్లో నైరాశ్యం—పైకి మొండి ధైర్యం.

ప్రాణరక్షణాధ్యేయం ముందు భయాలు నశించినాయ్—బాధలు లయించినాయ్—కోష్టంలో ఎద్దు, ఎడ్లకోసం

తండ్రీ నీటగలసి పోయారు. నట్టింటిలో కన్నతల్లిపుట్టే మునిగింది. భార్యతో, బిడ్డలతో, రాతి హృదయంతో బయట బడ్డాను. ఏగమ్యం చేరబోతున్నానో! ఏ భవిష్యం ఎదురౌతుందో!

ఊళ్ళో వాళ్ళంతా ఏమైనారో? గుండ్లకమ్మ పొంగులే కొంప ముంచే శాంయా? ఊరచెరువు నీరు ప్రజలపేరు మాపివేసిందా? ఆంధ్రదేశ మంతటికీ సాంద్ర వర్షాలుండేనా? తెలుగులంత నావలెనే దీనదశను పొందేరా? దేవా! దీనులైన నాతెలుగు ప్రజల్ని కాపాడు తండ్రీ!

ఇదేమిటి? ఈ వరదకు యింతనీరు ఎలా వచ్చింది? ఇది జలప్రళయమా? ఇల నాశమా? సమరుక్కుటల్లో శాంతి కూలిపోయినట్లు వరద వుధృతంలో నేను పడ్డాను. శాంతివెంట కూలిపోయే సత్యం లాగా నా యిల్లాలు నన్ను అనుసరించింది. చెట్టు పడటంతోనే చెదిరిపోయే పిట్టల్లాగా, పడిపోవడంలో మా బిడ్డలు విడిపోయారు. ఎలాగో భార్యా నేనూ లేచి నిలబడ్డాం—

'ఏమండీ బాబు'

'............'

'ఏమండీ పాప'—ఆమె కంఠం వణికింది.


'.........'— నా శరీరమే వణికింది. ఈ చీకట్లో వాళ్ళకోసం ఎక్కడని వెదకేది? ఈ వరదలో వాళ్ళకోసం ఎటువేపు చూచేది? 'అమ్మా! గంగా! ఉన్న యిద్దరు బిడ్డల్ని ఒక్కసారే కబళించావా తల్లీ! ఇంకా విరియనిపువ్వులు— అమాయకమైన గువ్వలు—వీళ్ళని మాకు వేరు చేయడం యిదేమిన్యాయం దేవా? కనుల దీపాలైన కనుగందులు దూరమయారు. ఇంకా బ్రదకడ మెందుకు? ఆశలకు నిలయాలై, అనురాగ ల పూలు నా పసివారు, గంగలో కలసిపోయిన పిదప యింకా బ్రతకడం ఎందుకు? ఈ ప్రయాణం ఎందుకు?

బ్రతుకునిచ్చిన తల్లిదండ్రులు పోయారు—పసివారు గతించారు—నా పశువులు నాశనమైనాయి. ఇంకా జీవితం ఎందుకు? ఇంతలో మెరుపు — ఆమె ముఖంలో దైన్యం—అపును ఆమె దీనపు చూపుల్లో కరిగింది నామనస్సు—'నీకోసమైనా బ్రతుకుతాను—ఎంత బాధనైనా భరిస్తాను—' ఎంతకష్టమైనా మనకు ఎడబాటు లేదు—ఏకంగా మరణిద్దాం.' —అబలకు అభయమిస్తూ, గమ్యమెరుగని గమనం సాగించాము.


*　　*　　*

తెల్లవారింది. లోకమంతా వెల్లువలతో తెల్లవారింది, భూమి అంతా జలసముద్రమే. శవాలమయమే జలమంతా. తనబిడ్డల విషమస్థితికి ధరణి తల్లి యేడిస్తే కన్నీరు కాలువలు గట్టింది. మున్నీరుగా మారింది. కంటి చూపుమేర జలమే. సముద్రంలో తరంగాల లాగా జలములో శవాలు. ఎక్కడజూచినా శవాలు— మనుషులు, గేదెలు, గొర్రెలు, మహిషాలు — ఎద్దు — ఆవులు—కుక్కలు — పందులు—అంతా మృత్యువు చిందులు.

ముసలివాళ్ళు, పడుచువాళ్ళు, పసివాళ్ళు మృత్యుదేవి కోరలలో చిక్కి నూరేండ్లు పూర్తి చేసుకున్నారు. ఇక్కడ తారతమ్యంలేదు. ధనగర్వంలేదు జీవు మంటిమీద జలం నిండింది. ఎటుజూచినా జలమే. మింటినుంచి జలం కారుతుంది. అంతా సమానమనే సిద్ధాంతమే వుంది. కోటీశ్వరుని శవము ప్రక్క 'కుచేలుని'




'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి; ఆంధ్ర పత్రిక వార పత్రిక, మద్రాసు—1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥




రైల్వే స్టేషన్ వద్ద: రామాలయంవీధి.

**ఏజెంటు కావలెను**
**(రు. 1000/- సంపాదించండి)**
జీతంమరియుకమిషన్‌మీద స్టాండర్డ్ ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్లు మరియు ఇండియన్ ఆర్టు చీరలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు మరియు శాంపిలుకై నేడే వ్రాయండి.



BHARAT AGENCIES, (59)
Kolhapur, Delhi—7.

**ఎలెక్ట్రిక్ & రేడియో ఇంజనీరింగ్ కోర్సు**
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.
M. CHANDRAS (E)
Box No. 1271. Delhi 6.

# నేనెందుకు బ్రతికాను

శవం — బ్రాహ్మణుని శవం చెంతగా హరిజనుని శవం — మేడల్లో నివసించే వాళ్ళు, గుడిసెల్లో వసించేవాళ్ళు కూడి మహా ప్రస్థానం చేస్తున్నారు. జాతివైర మిక్కడలేదు. మార్జాలము మూషికమూ రెండింటి శవాలు ప్రయాణం కలిసే చేస్తున్నాయి పాముపడగ నీడల్లో కప్ప ప్రయాణం చేస్తుంది. స్వార్థాలు స్పర్థలు ఈర్ష్యలు అసూయలులేవు—ప్రాణభీతి, మానవతాగీతి మాత్రమే వున్నాయి.

మేమల్లాగే సాగుతున్నాము. ఆమె కరము నా భుజంమ్మీద, నాచేయి ఆమె నడుముచుట్టూ—శవాలకు మధ్యగా జగమంతా మధ్యగా అలానే — అలానే— శవాల సరస్సులో జలవిహారం చేశాము—

పెండ్లి పీటలమీది నుంచి పెను తుఫానుకు చిక్కి బ్రహ్మముడి విడిపోని లేబ్రాయపు దంపతులు, పుట్టి బిడ్డకు స్తన్యమియ్యక కన్నుమూసిన బాలెంత, స్నిగ్ధసుందరమైన ఎలజవ్వని శవం—రామాచారి శవంతో గదిసికొని పోయే మాదిగ శవం—గడ్డితిని బంగారం తిని గరిక పోచకూడా మోసుకపోలేని బంగారుసెట్టి శవం—వోట్లకోసం పదవి కోసం తపించిన రాజకీయ నాయకుని శవం—పశుల శవాలు, పశువుల కళేబరాలు— అంతా మృత్యుగుహ — అంతా మిత్రకిస్వాహా — సరిహద్దులుకొలబద్దలు లేవు అసమానత, అంతస్థులులేవు—

అదిగో నా తండ్రి శవం—పశువుల కోసం ప్రాణత్యాగం చేసిన మేటిరైతు శవం—ఆవెనక మూగజీవాలు — మరణంలో గూడా అవి యజమానిని విడువలేదు— 'నాన్నా! కొడుకు కళ్ళముందు నీవెల్ల వసబోయే నిన్నుచూస్తూ ఏమీ చేయలేని అసమర్థుడిని నన్ను క్షమించు.'

తన మందులతో ఎందరికో ప్రాణ దానంచేసిన వైద్యుడు ప్రాణాలు కోల్పోయాడు —విద్యార్థుల మనస్సుల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన శర్మ మాష్టారు చీకటిదారుల్లో ప్రయాణం — అంతిమ ప్రయాణం — చేస్తున్నాడు — ఇన్నా — అన్నా! ఎన్నో హృదయ విదారకదృశ్యాలు— ఎదలు పగిలించే దృశ్యాలు—వ్యథలు రగిలించే దృశ్యాలు—!

భూమిమీద పుట్టడంతోనే మరణించడం ఖాయమే— కాని ఈవిధంగా కడతేరిపోవడమా? ఒకరేవులో యిన్ని కుత్తుకలు తెగడమా! మరణించిన ఈమంది భాగ్యులతో ఎన్నెన్ని ఆశలు ఆశయాలు కోర్కెలు ప్రేమలు గంగలో కలిశాయో! కళలు విద్యలు ఎన్ని గంగలో కలిశాయో—

నేను, ఆమె, ఒకరికొకరం అభయమిచ్చుకుంటూ ఆశవాల సాగరంలో సాగిపోయాము. మాలాగే ప్రాణంకోసం అక్కడక్కడా మనుజులు —పశువులు— మా అప్పుల్లాగా ప్రాణాలుపోయిన శవాలు అన్నిచోట్ల—

ఎలాగోజ మేమొక చెట్టుమొదటికి చేరుకున్నాం—గొంతుబంటి నీటిలో అది మాకు కొంత రక్షణ యిచ్చింది.

అక్కడే కొన్ని గంటలు గడిపాము. అక్కడే వెలుతురు మాసింది. చీకటి వ్యాపించింది. నేను చెట్టుఎక్కాను. నా యిల్లాలు చేతులందిస్తే మెల్లగా చెట్టు పైకి చేర్చాను. మేమేకాదు ఆ చెట్టు కొన్ని పక్షులకు పాములకు ఆశ్రయమిచ్చింది. ఆ ప్రాణభీతిలో జాతి వైరానికి తావేదీ?

నిశీథంలో, విషాదంతో, భయంతో, ప్రాణభీతితో అలాగే గడిపాము— అల్లాగే తెల్లవార్చాము. తెల్లవారగనే వర్షపు హోరు కాస్తంత తగ్గింది. గాలి తీవ్రంగా సాగింది.

ఆడుగో! అల్లంతదూరంలో సుబ్బయ్య తాత! మా వూళ్లో పురాణం చెప్పి, నైతిక పునరుద్ధరణ కోసం నడుంకట్టిన తాత! మానవతా భ్రాత! భగవాన్! అలాటి సజ్జనులనైనా రక్షింపగూడదూ! అరె! తాత ప్రాణ రక్షణకోసం కొట్టుమిట్టాడుతున్నాడు. అలాటివాణ్ణి రక్షించడం కంటె జీవితంలో మంచి పని వుండదు. నాలో మానవత చిందులు త్రొక్కింది, 'నువ్విక్కడేవుండు — తాతను రక్షించుకొస్తాను —'చెట్టుమీంచి నీళ్ళలోకి దూకాను. ఈతనేర్చిన ఫలితం నేడుగదా పొందేను? తాతకోసం, తాత దిశగా ఈదాను — ఈదాను— ఎంత దూరమో —నాలుగు ఫర్లాంగులు కావచ్చు ప్రవాహం వాలులో అనుకూలమైంది.

తాతను చేరుకునేప్పటికి వారి ప్రాణాలు లోకపు ఎల్లలు దాటిపోయాయి. నా ప్రయత్నం బూడిదలో కలిసిపోయింది. నా త్యాగం నిరర్థక మైంది. నా కృషి ఫలించలేదు—తాత దాటిపోయాడు. నన్ను చూచాడు. 'బాబూ' అని కేకవేస్తూనే పోయాడు.

పోనీ! వానికోసం అశ్రువులు రాల్చే సమయంలేదు. సుశీల ఎలావుందో—తిరుగు ప్రయాణం చేశాను. వరద ఎదురు తన్నింది—గాలి ప్రతికూలమయింది. ఎలా నేనుపోవాలో తెలీలేదు. శక్తిని కూడ గట్టుకున్నాను. ప్రాణంపోయినా సుశీని చూడా లనుకున్నాను. ఎంత ప్రయత్నించానో చెప్పలేను—ఎలా ఈదానో వ్రాయలేను—ఎన్నిగంటలు పట్టిందో నుడువలేను—చేరాను—చెట్టును చేరాను. ఏదీ మా కాశ్రయమిచ్చిన వృక్షం—విరిగి పడింది—నా జీవితమే విరిగింది. చెట్టు కూలడంతోనే చెలియ కూలివుంటుంది. నా జీవితమే కూలింది.

అంతటి విలయంలో జంటగా పయనించిన సుశీల నన్ను ఏకాకినిచేసింది. అంతటి విపత్తులో ఆలంబనమైన వనిత గంగలో కలిసింది. ఎక్కడ నీకోసం వెదకగలను? ఎక్కడికి నీకోసం ఎదురు రాగలను. ఎన్నాళ్లో నన్ను వస్సీటిలో తేల్చి కన్నీటి కాల్వలో కలసిపోయావా? చెలీ! నీ మంజీర క్రేంకారాలు నా ఎడదలో నవరస తరంగాలే! నీ నీలవేణిలోని మల్లియలమాల నా మనస్సుకు మలయజమే! నీ నయనాంచనాల్లో వెన్నెలవాక నాకు చీకటిమూక పోకార్చే యినరేఖయే—నీ పరిష్వంగ సుఖంనాకు స్వర్గమే—నీవు నా భావాంబునిధిలో తరంగనివి—నా మానస సరోవరంలో మరాళానివి. కమనీయభావాల కపురపు హారతివి — ఏ పూర్వ పుణ్యవశానో నా పంచలో చేరావు—నాలోని రసరాజ్య డోలికా వీచికవు—ఒకసారి నీమోము చూపించవా? కన్నెత్తి నన్ను చూడవా? నోరార పిలువవా? నా పిలుపులందుకోవా?

లోకంలో కోట్లకొలది నిర్భాగ్యులుండవచ్చు. నా వంటి దురదృష్ట జీవిలేడు. కన్నవారు కన్నుమూస్తే, పసివారు మరణిస్తే, భార్య విడిచిపోతే, స్వేచ్ఛకి ఆధారమైన ఎడ్లు వెళిస్తే పిల్లల్ని జలాల సముద్రాలైతే—నేనెందుకు బ్రతికాను? ఎంతటి నిర్భాగ్యుడను.

* * *

నేనెందుకు బ్రతికానో చెప్పనా? నేను జూచిన నిజపు మూటలను విప్పనా? కొన వూర్పుతో బ్రతుకున్న ఒక స్త్రీ కంఠంలోని బంగారు సొమ్ములను లాక్కుపోయిన మనిషి గుండెల్లోని దానవత్వాన్ని చూడడానికి—

కట్టుకున్న మగాడు గంగలో కలిస్తే, అప్పులు బంధువులు ఆపదకు గురియైతే, భీకరహరిణేక్షణయై బెదిరిపోయిన మన మృతో వెనకే ఒక చిన్నదాన్ని [illegible] రించి కామవాహము తీర్చుకొన్న మనుష్యి చూట్టానికి బ్రతికాను—

వరదలో కొంపకూలిన వారి అసులను పరాధుర్య చాటున పరిగ్రహించిన మనుజశ్రేష్టులను చూడడానికి,

వరద బాధితులకై వందలు వేలు జమచేసి, ఇనుప పెట్టెల జేర్చి, కరుణామయుల్లాగా మొసలికన్నీరు గార్చే మహానుభావుల్ని చూడడానికి,

ఆకాశం నుండి ఒక విమానం భోజ్యమందిస్తే, దానికోసం మనషులు కుక్కలు కాట్లాడుకొంటుంటే, వాళ్లను తరిమేసి పావులా కొక పొట్లమమ్మిన

# శ్రీ లక్ష్మీ విజ్ఞాన పజిల్ నెం. 12

Licensed by the District Collector, Krishna L No. 1/69-D/8-3 1969

ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషను జిల్లా కలెక్టరుగారి కార్యాలయములో సీలు చేయబడినది.

రు. 800 లు గెలుపొందండి. ఆల్ కరెక్టుకు మాత్రమే బహుమతులు

ఒకే పేరుతో 2 కూపనులకు మించి పంపరాదు. విజేతలైన వారందరికి ప్రైజు పంచబడును.

| పజిల్ నెం 10 | | | | పజిల్ నెం 12 | | | |
|---|---|---|---|---|---|---|---|
| 26 | 12 | 13 | 23 | | | | |
| 17 | 19 | 22 | 16 | | | | |
| 20 | 18 | 15 | 21 | | | | |
| 11 | 25 | 24 | 14 | | | | |

ఒక ఎంట్రీ రుసుము రు. 1-00

సీలు తీయబడిన కీ సొల్యూషను ముగింపు తేది 9-5-1970

ఆధారములు. పజిల్ నెం. 12లో 13 నుండి 28 వరకుగల అంకెలను వాడవలెను. ఎటుకూడినా (నిలువు, అడ్డము, మూలలు) 82 రావలెను. వాడిన సంఖ్య వాడకూడదు.

నిబంధనలు: కూపనులు తెల్ల కాగితంపై వ్రాసి పంపవచ్చును. రుసుము M.O.ద్వారామాత్రమే రసీదు జతపరచి, కూపను, రసీదుల వెనుకవైపు అడ్రసు వ్రాసి ముగింపు తేదీలోగా మాకు చేరునట్లు పంపవలెను. విజేతల లిస్టు కొరకు 20 n.p. స్వంత అడ్రసు కవరు పంపవలెను. కీ సొల్యూషనలోని ప్రతి గడిలోని అంకెకు సరిపోని అంకె తప్పుగా ఎంచబడును. ఈ పజిల్ కు సంబంధించిన వివాదము లన్నియు మచిలీపట్నం కోర్టులో పరిష్కరించుకొనవలెను. ఇతర దేశములలో నివసించువారు ఈ పోటీలో పాల్గొనరాదు. పునః పరిశీలనకు డ్రా అయిన 15 రోజులలోగా రు. 5-00 M.O. చేసి రసీదు పంపవలెను. పునః పరిశీలనలో విజేతలయినచో ప్రయిజు పంపబడును. లేనిచో రు. 5-00 లు కోల్పోవుదురు. పై నిబంధనలు ప్రభుత రూల్సు ననుసరించి రూపొందించబడినవి. ఈ పజిల్ తాలూకు విషయాల్లో మేనేజరుదే తుది నిర్ణయము.

పజిల్ నెం. 10 విజేతలు:— పి. వి. రమణరావు, విశాఖపట్నం; వి. హెన్రి జోసఫ్, వాల్తేరు; పి. శ్యామలా దేవి, సికింద్రాబాదు.

ముఖ్య గమనిక: N.G.Os సమ్మెవలన చైర్మన్‌గారైన డిప్యూటి కలెక్టరుగారు పజిల్ నెం. 11 డ్రా తీయలేదు. డ్రా తీసిన వెంటనే ఆంధ్రపత్రిక వీక్లీలో ప్రకటించబడును.

Address. The Manager. SRI LAXMI VIGNANA PUZZLE, Chilakalapudi (P.O), Machilipatnam-2.

## నేనెందుకు బ్రతికాను

ఉన్నవాతులను చూట్టానికి బ్రతికాను—

పదుగురకు పంచడానికి ప్రభుత్వం పంపించిన సాయం తన పంచలో పంచి కునీపర్పు నింపించిన బాపతులను వీక్షించడానికి, మనిషిలోని ఆర్తిని చూచి ధర పెంచి లాభమార్జించే వ్యాపారులను చూట్టానికి బ్రతికాను—

అందుకేగదు — ఇంకెందుకు బ్రతికానో చెప్తాను.

మూడురోజుల నుండి ముసిరిన జడిలో చిక్కి, క్షుద్బాధతో కడుపు మండిపోతుంటే, తనకు లభించిన కొంచెము కబళాన్ని, తనకంటె దీనుడైన వానికి పెట్టి తృప్తి పడ్డ ముసలివాని కన్నులలో కాంతుల్ని చూడడానికి బ్రతికాను. నా బ్రతుకు సఫలమైందనుకున్నాను.

వానలో గాలిలో తమ ప్రాణమర్పించి పాటివారిని రక్షించే త్యాగులున్నారని తెలిసికోడానికి,


తమకున్న యింతలో ఒక కొంత ఆర్తులకు అందించే భవ్యులను కనడానికి,

ఈతి బాధకు గురైన ఆయా ప్రాంతాల్లో సేవకై ధనాన్ని కాలాన్ని వెచ్చించిన బహుకొద్ది మంది అధికార అనధికార ప్రముఖులను చూడడానికి—

కళాసేవలో ప్రజాసేవను జోడించి, మా కష్టాలు బాపడానికి కళను వినియోగించిన కళాకారులను చూడడానికి—

## రంగుల రాట్నం

# బీవరు (BEAVER)




"బీవరులాగా శ్రమించడం" అని ఇంగ్లీషు వాళ్లు తరుచు అంటూ ఉంటారు. బీవరులాగా తెలివిగా, శ్రమపడి ఫలితాన్ని సాధించే జంతువు మరొకటి లేదు. బహుశా మానవుడివి ఆవిధంగా పోలుతాయి.

బీవరు అనేది నీటిలో నివసించే స్తన్యజీవి. ఉడతలకి, కుందేళ్లకి దగ్గిర బంధువు. ఆహారంకోసం, తగిన వసతికోసం శత్రువుల నుంచి రక్షణకోసం, ఇది పడే శ్రమ జంతుకోటిలో అద్వితీయం. నదికీ ఆనకట్ట కట్టి సరస్సుగా రూపొందించి, ఆ సరస్సుమధ్య కట్టెలతో, పుల్లలతో ఒక ఆశ్రయం నిర్మించుకొని నీటి అడుగున భూమిలోనుంచి దానిలోకి మార్గం ఏర్పరుచుకొని శత్రువుల నించి తనను తన సంతానాన్ని కాపాడుకోడానికి దీని ప్రయత్నం మొదటినించి కొద్దిగా చెప్పుకొందాం.

నది మధ్యలో ఆశ్రయ స్థలాన్ని—నీటిమట్టానికి 4, 5 అడుగుల లోతున ఉండేట్టు ఎంచుకొంటుంది. ప్రవాహానికి దిగువన ఒడ్డున ఉండే పెద్ద, చిన్న చెట్లను మొదలు కొరికి, నేలకు ఒరిగేట్టు చేస్తుంది. మహావృక్షాలు కూడా దీని శ్రమకు పడిపోతాయి. అవి నీటిపైపుకే పడిపోతాయికాని నేలవైపుకు కాదు. బహుశా చెట్టు ఆ వైపుకి బరువుగా ఉండడంవల్లనే [దానికీ కారణం ఉంది] ఇది సాధ్యం అవుతుంది. కాని ఆవిధంగానే పడాలని బీవరు నిర్ణయించలేదు. అడ్డంగా పడిన మహావృక్షం, ఆనకట్ట అవుతుంది. ఆ తరవాత కొమ్మలని త్రుంచి కుప్పలు కుప్పలుగా అడ్డం వేస్తుంది. ఈ విధంగా 2 నుంచి 15 అడుగుల ఎత్తు వరకు ఆనకట్ట పెరుగుతుంది. నది నిడివిని బట్టి ఇది కొన్ని వందల అడుగుల వరకు నదికి అడ్డంగా వ్యాపిస్తుంది. ఇది తిన్నగా కాని, విల్లు ఆకారంలో వంగి కాని, S ఆకారంలో కాని ఉంటుంది. అనేక టన్నుల కలప చేరవేసి ఒక జలాశ్రయాన్ని ఏర్పరుస్తుంది.

జలాశ్రయానికి మధ్య, తన ఆశ్రయ స్థలాన్ని ముందే ఎంచుకొంటుంది. కదా నీటి అడుగునించి దానిలోకి సొరంగం తవ్వుకొంటుంది. దానిపైన కట్టె పుల్లలు వేసి గుట్టగా వేస్తుంది. లోపల నీటిమట్టానికి పైన గూడు, దానిలోకి నీటిలోంచి సొరంగం ఏర్పడతాయి. కట్టెల మధ్య మటితో తాపీ పని చేస్తుంది ఇది వర్షాకాలం తరవాతే చేసి, ఎండడానికి అవకాశమిస్తుంది లేకపోతే వర్షం తాకిడికి కరిగి పోతుందని దానికీ తెలుసు ఈ గూడు జలాశ్రయానికి మధ్య, పైకి కనబడుతూ ఉంటుంది. గాలి చొరడానికి ఈ గూడు మధ్య ఒకరంధ్రం ఎదులుకొంటుంది.

బీవరు ఏర్పాటు చేసుకొన్న జలాశ్రయం కొన్ని ఎకరాలు ఉంటుంది. అప్పుడప్పుడు తన జలాశయంలో ఈదుకొనిపోయి మొక్కలు కొమ్మలు తెచ్చి గూటిలో తింటాయి. పిల్లలకు నీటి తాకిడి లేకుండా ఎత్తైన ప్రదేశంలో గదులు, అరలు నిర్మిస్తాయి. ఇలాటి ఆశ్రయం ఏడాదికి ఏడాది పెరుగుతూ ఉంటుంది నిత్యం దానికి కావాలసిన మరమ్మత్తులు చేసుకొంటూ ఉంటాయి. నీటి అడుగు నేలలో కూడా వందలాది మీటర్ల పొడవు మార్గాలు ఏర్పరచుకొంటాయి.

బీవరు దంతాలు పని చేసిన కొద్దీ అరిగిపోవు. అంతకంతకూ వాడీ అవుతూ ఉంటాయి. కాలివేళ్లు ఈదడానికి వీలుగా ఉంటాయి. తోక ఈదడానికి శత్రువుల ఉనికిని గ్రహించి ఇతరసభ్యులకు తెలపడానికి ఉపయోగపడుతుంది.

బీవర్లు సాధారణంగా జీవితమంతా ఒకే జతగా ఏకపత్నీ [పతి] వ్రతం—జరుపుతాయి. సంతానం ఎదిగి యుక్త వయస్సుకు రాగానే తన కొడుకులను కూడా మగ బీవరు ఉండనీయదు. ఆ బయటకుపోయి తమతమ జతను ఎన్నుకొని వేరే ఆశ్రయం నిర్మించుకోవలసిందే!